అడుగు దాటి కదల నియ్యను.. నా- కభయమియ్యక నిన్ను విడువను... ॥ 3 ॥

అడుగు దాటి కదల నియ్యను....

గడియ గడియకు తిరిగి తిరిగి, అడిగితిని వేసార వచ్చెను... ॥ 2 ॥

గడువు తప్పిన నేను ఇక బహు దుడుకుతనముల సేయుదును... ॥ 2 ॥

నిను, అడుగు దాటి కదల నియ్యను.. నా- కభయమియ్యక నిన్ను విడువను...

అడుగు దాటి కదల నియ్యను.. నా- కభయమియ్యక నిన్ను విడువను... అడుగు దాటి కదల నియ్యను....

కుదురుగా కూర్చుండ నియ్యను.. నీకు కోపమొచ్చిన భయము చెందను... ॥ 2 ॥

మదిని ఎరింగియు ఇంక నీ మొకమాట మేమియు లేదుగదా.. ॥ 2 ॥

నా హృదయ కమలమునందు నీ మృదు పదములను బంధించి వేతును...

అడుగు దాటి కదల నియ్యను.. నా- కభయమియ్యక నిన్ను విడువను...

అడుగు దాటి కదల నియ్యను.. నా- కభయమియ్యక నిన్ను విడువను... అడుగు దాటి కదల నియ్యను....

రేపు మా పని జరిపితే, నే నాపు జేసెడు వాడగాను.. ॥ 2 ॥

ప్రాపు నీవని నమ్మి కొలిచిన పాపమున లెడబాపి దయతో... ॥ 2 ॥

తేపతేపకు నీదు మోమిటు జూపకుణ్ణిన వోర్వసుమ్మి...

అడుగు దాటి కదల నియ్యను.. నా- కభయమియ్యక నిన్ను విడువను...

అడుగు దాటి కదల నియ్యను.. నా- కభయమియ్యక నిన్ను విడువను... అడుగు దాటి కదల నియ్యను....

పతిత పావన బిరుదు లేదా.. నన్ను పరిపాలన చేయరాదా... ॥ 2 ॥

ప్రతి దినంబును దేవ నిను భూపతి వటంచును వేడితిని... ॥ 2 ॥

నీ హిత జనమ్ములు వచ్చి, నన్ను వేడుకోనినను విడువ నిన్ను...

www.telugulyrics.org

---

అడుగు దాటి కదల నియ్యను.. నా- కభయమియ్యక నిన్ను విడువను...

అడుగు దాటి కదల నియ్యను.. నా- కభయమియ్యక నిన్ను విడువను... అడుగు దాటి కదల నియ్యను....

భూరి భద్రాచలవాస, రామ భుజగ శయన, భక్త పోష.. ॥ 2 ॥

కూరిమిగా నిను విడిచి పెట్టిన, ధారుణిని భద్రాద్రి రాఘవ... ॥ 2 ॥

మారుపేరున పిలువు నన్ను, రామదాసుండనెడి నామము...

అడుగు దాటి కదల నియ్యను.. నా- కభయమియ్యక నిన్ను విడువను...

అడుగు దాటి కదల నియ్యను.. నా- కభయమియ్యక నిన్ను విడువను... అడుగు దాటి కదల నియ్యను....

www.telugulyrics.org